

19వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు 8




## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు

# ప్రభుత్వం బాటలు

విజయవాడ బ్యూరో, నవంబర్ 24, మేజర్ న్యూస్ : విద్య తో పాటు, నైతిక విలువలు విద్యార్థులలో పెంపొందించి వారి బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర విద్యా



- విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసేందుకే విలువల విద్యా సదస్సు
- విలువలతో విద్యను సమన్వయం చేస్తూ మంత్రి నారా లోకేష్ ముందడుగు
- మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకి స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్

మిగతా 2లో



# ప్రతి ఎకరాకు నీరందిస్తాం..

**ప్రతి ఒక శాస్త్రవేత్త కావాలి**

**రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాము**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు**

ఘంటసాల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రతి రైతు శాస్త్రవేత్త కావాలని, వ్యవసాయం లాభసాటి కావాలనే ఉద్దేశంతో రైతన్నా మీకోసం చైతన్య కార్యక్రమం చేపట్టామని, రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఘంటసాలలో రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా మంత్రి లాంచనంగా ప్రారంభించారు. తొలుత మంత్రి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసంలో 5 సూత్రాలను క్లస్టర్ రైతులు అయినపూడి యశోదర, దోనేపూడి విజయలక్ష్మి, బండి పరాత్మరరావులకు వివరించి కరపత్రాలను అందజేశారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిగతా 2లో...

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- కూటమి ప్రభుత్వ ప్రత్యేక చర్యలు
- ఎస్ఎన్ గొల్లపాలెం, ఘంటలమ్మపాలెంలో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

మిగతా 2లో



## పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లాను వినూత్న కార్యాచరణ

- 18.5 శాతం వార్షిక వృద్ధి రేటు లక్ష్య సాధనకు కృషి
- 563 కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై నిరంతర పర్యవేక్షణ
- ప్రజారోగ్యం, ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి
- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా అన్ని శాఖల అడుగులు
- త్వరలో ఆంధ్రా ట్యాక్సీ మొబైల్ యాప్!
- ఒకే డిజిటల్ వేదికపై సమస్త పర్యాటక సమాచారం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకొని రెండో ఏడాదిలోకి అడుగు

వివరాలు 7లో





## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం ఉదయం మంత్రి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి మచిలీపట్నం మండలంలోని సుల్తా నగరం నుండి ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామం వరకు నాబార్డు నిధులతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణానికి గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దాదాపు రూ.కోటి నాబార్డు నిధులతో మండలంలోని సుల్తానగరం నుండి ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామం వరకు 1.350 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో రూ.50 కోట్ల నిధులను ఖర్చు చేసి సీసీ రోడ్ల నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో సిసి రోడ్లు పూర్తి చేశామని, త్వరలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో డ్రైనేజీలు నిర్మిస్తామని, ఇంటింటికి తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఇప్పటికే ఇళ్ల స్థలాలు మంజూరైన వారు నిర్మించుకోవాలని చెబుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ట్రాక్టర్ దమ్ము చక్రాలతో తిప్పి రహదారులు పాడుచేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు చెబుతూ అందుకు ప్రత్యామ్నాయంగా దమ్ము చక్రాలకు పట్టీలు వేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి రహదారి ధ్వంసానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రహదారి నిర్మాణ నాణ్యతలో రాజీ పడకుండా అభివృద్ధి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తోందన్నారు. గుంతలరహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటికే పలు రహదారులను అభివృద్ధి చేసిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఘంటలమ్మపాలెంలో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన:సోమవారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర మండలంలోని ఘంటలమ్మపాలెంలో నాబార్డు నిధులు రూ.75 లక్షల వ్యయంతో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలోని వినాయక దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం, దాదాపు 1.30 కిలోమీటర్ల ఘంటలమ్మపాలెం రహదారి అభివృద్ధికి నాబార్డు నిధులు వెచ్చిస్తున్నామని, త్వరలో సంబంధిత పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, సిసి రోడ్లు చాలా వరకు పూర్తి చేశామని, త్వరలో డ్రైనేజీలను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని తెలుపుతూ, రాష్ట్రంలో దాదాపు 64 లక్షల మంది లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందిస్తున్నామని, మహిళలకు ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేసి ఎంతో లబ్ధిని చేకూర్చామన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఏపీకి దాదాపు 13.5 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా రాష్ట్రంలో 18 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. 2026లో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తికానున్నదని దానికి అనుబంధంగా గోవా షిప్ యార్డ్ వారు దాదాపు 6వేల కోట్ల పెట్టుబడితో మచిలీపట్నంలో షిప్ యార్డు పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ.40 కోట్లతో చేనేత పరిశ్రమ క్లస్టర్ ఏర్పాటు, కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారని వివరించారు. మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్ల వరుసతో విస్తరించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామంలో జల్జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, దక్షిణ మండల తహసీల్దారు మధుసూదనరావు, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, సోమశేఖర్, మధు, అమ్మిశెట్టి శివ, వేణు తదితర కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు

(మొదటిపేజీ తరువాయి)

శాఖ ఆధ్వర్యంలో సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం విలువల విద్యా సదస్సు-2025 కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు లకు ఎంపీ కేశినేని శివనాథ్,ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ లక్ష్మీశాల తో పాటు ఇతర ప్రభుత్వాధికారులు స్వాగతం పలికారు. విద్యార్థుల్లో నైతికత, ధార్మికత, మానవీయ విలువలను పెంపొందించాల్సిన అవసరం పై చాగంటి కోటేశ్వరరావు చేసిన ప్రవచనం విద్యార్థుల్లో నైతిక విలువలు పెరగటానికి ఎంతో దోహదపడిందని ఎంపీ కేశినేని శివనాథ్ అభిప్రాయ పడ్డారు. చాగంటి లోతైన ఆలోచనలు, సదాచార పాఠాలు యువతలో నైతికతను పెంపొందించేందుకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల మనోభావాలను పునర్నిర్మించడంలో ప్రభుత్వం ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థులకుపాఠ్య పుస్తకాలతో పాటు మనసును తీర్చిదిద్దే సద్గుణాలు నేర్పించాలనే ఉద్దేశ్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారికి సత్సంకల్పాలు, సన్మార్గం చూపే



ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నాయకులు మరింత బాధ్యతతో ముందుకు రావాలని తన ప్రవచనంతో తెలియజెప్పిన రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టభిరామ్, గొట్టుముక్కల రఘురామరాజు ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ & కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఎకరాకు నీరందిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి జనాభాలో 64% వ్యవసాయం దాని అనుబంధ రంగాల పై ఆధారపడి జీవనం సాగిస్తూన్నారన్నారు. తద్వారానే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనీ ఈ రంగంలోనే నిరంతరం సమస్యలు ఇబ్బందులు ఉంటాయన్నారు. రైతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా ర ముఖ్యమంత్రి రైతన్న మీకోసం కార్యక్రమం తీసుకొచ్చారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే దిశలో ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. 2014 19 లో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి వర్షాలు లేకపోయినా సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. రాను రాను మనిషి ఆహారపు అలవాట్లు మారుతున్నాయ, ఎవరు తెల్ల అన్నం తినడం లేదని, రాగులు, సజ్జలు, సామలు వంటి చిరుధాన్యాల వైపు మళ్లుతున్నారన్నారు,. యాంత్రికరణ పద్ధతిలో నూతన వ్యవసాయ విధానాలను అవలంబించాలని ప్రతి రైతు సేవ కేంద్రంలో వ్యవసాయానికి కావలసిన అన్ని రకాల పనిముట్లు ఉండేలాగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాటిని ఉపయోగించుకొని మంచి దిగుబడులు సాధించాలన్నారు. ముఖ్యంగా డ్రోన్లు మందులు వెదజల్లడంలో బాగా పనిచేస్తున్నాయని వ్యవసాయానికి అనుకూలంగా ఉపయోగించుకోవాలన్నారు. పంటలకు అనుకూలమైన ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసి దేశ విదేశాల్లో అమ్మకం, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పంటల ఉత్పత్తులు విపరీతంగా వచ్చి పంటల ధరలు తగ్గాయన్నారు. రైతులు గిటు ్టబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చింద ్న్నారు. పంటల ధరలు తగ్గినప్పుడు, బడ్జెట్లో 300 కోట్ల ను కేటాయించి నప్పటికీ ఈ 16 నెలల్లో 1000 కోట్ల ఖర్చు చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో పొగాకు ధర తగ్గితే 300 కోట్ల వెచ్చించి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు, చిత్తూరు జిల్లాలో మామిడి పంట కిలో 4 కు పడిపోతే 300 కోట్లతో కొనుగోలు, కర్నూలు, కడప జిల్లాలో ఉల్లి రైతులకు నష్టం వాటిల్లితే 125 కోట్ల ఖర్చు చేసామన్నారు ఈ పంట నమోదు 106% పూర్తి, మొన్తా తుఫాను వలన ఏ ఒక్క రైతుకు నష్టం గానీ ఇబ్బంది గానీ లేకుండా ఉదారంగా ఎన్యుమరేషన్ చేసి రైతులందరినీ ఆదుకున్నామన్నారు. రైతుకు నష్టం జరిగితే ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి ఉంటుందని ఎవరైనా మిల్లర్లు ధాన్యం కొనుగోలులో తేమ శాతం తదితర ఇబ్బం దులు పెడుతుంటే రైతులకు న్యాయం చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆ మిల్లర్లను బ్లాక్ లిస్టులో ఉంచుతామన్నారు. ప్రతి రైతు ఏపీ ఏఐఎంఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకొని అందులో పంట వివరాలను నమోదు చేసుకుని అవగాహన పెంచుకొని, తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి. స్థానిక శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన నియో జకవర్గంలో 1.4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటివరకు 6,800 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 9.2 కోట్ల రూ పాయలు రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. ఘంటసాల లోని వ్యవసాయ పాలిటెక్నిక్ ను మత్స్య కళాశాలగా ప్రభుత్వం మార్చేందుకు తగిన కృషి చేయా లని మంత్రిని కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలాని సమూ న్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, గుంటూరు ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవి ద్యాలయం డైరెక్టర్ ఎన్ శివ నారాయణ అసోసియేట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి అధికారి జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నర్సింహులు, ఉద్యాన అధికారి జె జ్యోతి, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి, వ్యవసాయ శాఖ ఏడీలు మణిధర్, శ్యామల, తహసిల్దార్ విజయ ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి అనూష, మార్కెట్ యార్డ్ చైర్మన్లు తోట కనకదుర్గ, దోనంపూడి శివరామయ్య, వి ఏ ఏ పావని పలువురు రైతులు శిక్షణలో ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** పంచసూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకే "రైతన్నా.. మీకోసం" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని ఎన్ఎస్ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గో పాలకృష్ణ, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, రైతు సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు వేర్వేరు కార్యక్రమాల్లో తెలిపారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం, వీరవల్లి, పెరికీడు, వేలేరు తదితర గ్రామాల్లో సోమవారం రైతన్నా... మీకోసం కార్యక్రమంలో రైతులను కలిసి మాట్లాడారు. నీటి భద్రత, డిమాం డ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్,



ప్రభుత్వ మద్దతు ధర తదితర అంశాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖను రైతులకు అందజేశారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతు అవసరానికి అనుగుణంగా కోట్లాది రూపాయల పెట్టుబడి సాయం అందించడం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో వేల కోట్ల ఎంఓయులు కుదుర్చుకోవడం, నీటి భద్రతకు పోలవరం ప్రాజెక్టును రికార్డు సమయంలో పూర్తి చేసేలా కార్యాచరణ చేస్తూ మెట్ట ప్రాంతాల్లోని చెరువులు నింపి జలకళ తీసుకురావడం జరిగిందని వివరించారు. వ్యవసాయరంగ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలతో సహకారం అందిస్తూ రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వానికి రైతులు కూడా తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు. రంగ్నగూడెంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి, పీఏసీఎస్ చైర్పర్సన్ కనకవల్లి శేషగిరిరావు, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, టీడీపీ అధ్యక్షుడు పలగాని వీరాంజనేయులు, కొలుసు గంగాజలం, ఆలపాటి రాంబాబు తదితర రైతులు పాల్గొన్నారు. వీరవల్లిలో పీఏసీఎస్ చైర్పర్సన్ కలపాల నాని, ఉపసర్పంచ్ లంక అజయ్కుమార్, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి మండాది రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. వేలేరులో పీఏసీఎస్ చైర్పర్సన్ అవిర్నేని భవానీశంకర్, కాజ సురేష్, రైతులు పాల్గొన్నారు. పెరికీడులో వేగిరెడ్డి పాపారావు, అంజనేయులు, ప్రవీణ్, సూర్యావతి తదితర నాయకులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# రూ.12,999 ధరకే ఉత్తమ బడ్జెట్ ఫోన్‌ను ఆవిష్కరించిన మోటరోలా




**విజయవాడ, 24 నవంబర్ మేజర్ న్యూస్ :** మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశంలోని ప్రముఖ ఏఐస్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, ఈరోజు తన ఉత్తమ బడ్జెట్ ఫోన్ మోటో జి 57 పవర్ ను కేవలం రూ.12,999 ధరకే విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరికరం అత్యుత్తమ పనితీరు, మల్టీ-టాస్కింగ్ కోసం ప్రపంచంలోనే శక్తివంతమైన 1వ స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్4 ప్రాసెసర్, అల్టిమేట్ ఫోటోగ్రఫీ అనుభవం కోసం సెగ్మెంట్‌లోని అత్యుత్తమ 50ఎంపి సోనీ లిటియా™600 కెమెరా, స్లిమ్ డిజైన్‌తో సెగ్మెంట్‌లోని అత్యధిక 7000ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీతో బడ్జెట్ వర్గాన్ని పునర్నిర్వచించింది. అంతే కాకుండా, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ, ఎంఐఎల్-810హెచ్ తో సెగ్మెంట్‌లోని అత్యధిక మన్నిక, లీనమయ్యే 6.72" 120 హెచ్ జెడ్ ఎఫ్ హెచ్ డి ప్లస్ డిస్ప్లే, అన్నీ అల్ట్రా-ప్రీమియం పాంటోన్™ క్యూరేటెడ్ వీగన్ లెదర్ డిజైన్‌తో ఉన్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్4 ప్రాసెసర్ (4ఎన్ఎం) తో శక్తివంతమైన, మోటో జి 57 పవర్ ఈ ప్రాసెసర్‌ను కలిగి ఉన్న ప్రపంచవ్యాప్తంగా మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్. ఇది అత్యుత్తమ పనితీరును, అద్భుత వేగాన్ని అందిస్తుంది. ఇది అల్ట్రా-స్మూత్ మల్టీ టాస్కింగ్, లాగ్-ఫ్రీ గేమింగ్‌ను నిర్ధారిస్తుంది. అంతర్నిర్మిత 8జిబి ర్యామ్, ర్యామ్ బూస్ట్ 4.0తో 16జిబి వరకు విస్తరించదగినది. మొత్తం 24జిబి, 128జిబి యుఎఫ్ఎస్ 2.2 స్టోరేజ్‌తో, ప్రతి యాప్ తక్షణమే ప్రారంభించబడుతుంది, సులభంగా నడుస్తుంది. 11 5జి బ్యాండ్లు, వైఫై 6 మద్దతుతో, మోటో జి 57 పవర్ సూపర్ -ఫాస్ట్, నమ్మదగిన కనెక్టివిటీని అందిస్తుంది. నేటి హైపర్-కనెక్ట్ చేయబడిన ప్రపంచంలో వినియోగదారులను ముందంజ లో ఉంచుతుంది. మోటో జి 57 పవర్ సెగ్మెంట్ అత్యుత్తమ 50ఎంపి సోనీ లిటియా™600 సెన్సార్‌తో అమర్చబడి ఉంది. ఇది చీకటి వాతావరణంలో అల్టిమేట్ పనితీరు, తక్కువ శబ్దం, పెరిగిన కాంతి సున్నితత్వంతో అధిక-నాణ్యత చిత్రాలు, వీడియో లను తీస్తుంది. కెమెరా సిస్టమ్‌లో సెగ్మెంట్‌లో అత్యధిక 8ఎంపి అల్ట్రావైడ్ కెమెరా, రియల్-టైమ్‌లో రంగు, స్పష్టత, లై టింగ్‌ను తెలివిగా పెంచే 2-ఇన్-1 యాంబియంట్ సెన్సార్ కూడా ఉన్నాయి. ముందు భాగంలో క్వాడ్ పిక్సెల్ టెక్నా లజీ, ఫోటో బూత్ మోడ్‌తో 8ఎంపి సెల్ఫీ కెమెరా ఉంది. మోటో ఏఐ ద్వారా శక్తివంతమైన ఈ కెమెరాలో ఏఐ ఫోటో ఎన్‌హాన్స్‌మెంట్ ఇంజిన్, ఆటో నైట్ విజన్, ఏఐ-పవర్డ్ పోర్ట్రెయిట్స్, ఏఐ ఆటో స్మైల్ క్యాప్చర్ వంటి తెలివైన ఫీచర్లు ఉన్నాయి. వినియోగదారులు మ్యాజిక్ ఎరేజర్, ఫోటో అన్‌బ్లర్, మ్యాజిక్ ఎడిటర్ వంటి గూగుల్ ఫోటోస్ ఏఐ సాధనాలతో తమ సృజనాత్మకతను మరింత పెంచుకోవచ్చు. ఇవి అధునాతన జనరేటివ్ ఏఐ ఫోటోగ్రఫీ సాధనాలను ఫోన్‌కే తీసుకువస్తాయి. అదనంగా, అన్ని కెమెరాల నుండి 2కె వీడియోలను రికార్డ్ చేయవచ్చు. మోటో జి 57 పవర్ అధునాతన సిలికాన్ కార్బన్ టెక్నాలజీతో నడిచే సెగ్మెంట్‌లోని అగ్రగామి 7000ఎంఏహెచ్ బ్యాటరీని కలిగి ఉంది. దీని ఫలితంగా సంప్రదాయ బ్యాటరీలతో పోలిస్తే స్లిమ్మర్ డిజైన్, ఎక్కువ బ్యాటరీ జీవితం, మెరుగైన బ్యా టరీ ఆరోగ్యం లభిస్తాయి. ఒకే ఛార్జ్‌పై 60 గంటల వరకు రన్‌టైమ్ ను అందిస్తోంది - అంటే 2 రోజులకు పైగా పవర్ బ్యాకప్‌ను సులభంగా పొందవచ్చు - ఇది తన విభాగంలో అత్యుత్తమ ఎండ్యూరెన్స్ స్మార్ట్‌ఫోన్. ఈ ఫోన్ బ్యాటరీ కేర్ 2.0కి కూడా మద్దతు ఇస్తుంది, దీర్ఘకాలిక పనితీరును రక్షించడానికి, జీవిత కాలాన్ని పొడిగించడానికి ఛార్జింగ్ నమూనాలను తెలివిగా ఆప్టిమైజ్ చేస్తుంది.

# అరుణ్ ఐస్‌క్రీమ్ అద్భుతమైన ఐస్‌క్రీమ్ డోనట్‌లను ప్రారంభించింది

**ఐస్‌క్రీమ్ కోరికలకు, ఆనందానికి సౌకర్యం, చల్లదనం యొక్క పరిపూర్ణ కలయిక ది**





**విజయవాడ, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** ఈ సీజన్‌లో అరుణ్ ఐస్‌క్రీమ్స్,, నిజమైన పాలు, క్రీమ్‌తో తయారు చేసిన ఐస్‌క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్, పుష్ప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు, దాని ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్స్ను పరిచయం చేసింది. ఈ తాజా ఆవిష్కరణ ఐస్‌క్రీమ్‌ల ప్రపంచానికి ఉత్సాహభరితమైన కొత్త మలుపును అందిస్తోంది. రిఫ్రెషింగ్, ఉల్లాసభరితంగా, పూర్తిగా ఆస్వాదించదగినదాన్ని కోరుకునే వినియోగదారులను ఆకర్షించేందుకు రూపొందించిన ఈ చిన్న బైట్-సైజు ఆనందం సరదా, రుచికరమైన అనుభూతిని కలిపి అందిస్తుంది. అరుణ్ ఐస్‌క్రీమ్స్ నుండి ఇటీవలి ప్రయోగం అన్ని వయసుల వారిని ఆకర్షించే క్లాసిక్ ట్రీట్స్‌ను పునఃరూపకల్పన చేయడం, కొత్త క్రాఫ్టింగ్ అనుభవాలను అందించడంలో నిబద్ధంగా ఉంది. దాని ధోరణి-ఆధారిత ఆవిష్కరణ, స్థిరమైన నాణ్యతతో, ఈ బ్రాండ్ తరతరాల కుటుంబాలను సంతోషపరచడంలో, యువ ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అవ్వడంలో నిబద్ధతగా కొనసాగుతోంది. కీలక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి అఖండమైన సానుకూల స్పందన లభించింది. వారు ఐస్‌క్రీం డోనట్ యొక్క ప్రత్యేక రుచి కలయిక, క్రీమీ టెక్స్చర్, ఆకర్షణీయమైన ప్రదర్శనను ఎక్కువగా ప్రశంసించారు. సరైన మోతాదులో కలపబడి తయారుచేయబడిన, ఆకట్టుకునే రుచిగా గొప్ప ఆనందాన్ని ఇచ్చే అరుణ్ ఐస్ క్రీమ్ డోనట్ ఎప్పుడైనా తినదగిన పరిపూర్ణ ట్రీట్ ఎ పార్టీలు, కుటుంబ సమావేశాలు లేదా వారాంతపు కోరికలను సరదాగా, కొత్త రూపంలో తీర్చడానికి ఉత్తమమైనది. రూ.10 ధరకు అరుణ్ ఐస్ క్రీమ్ డోనట్స్ బెల్జియన్ చాక్లెట్ & కుకీ ఎన్ క్రీమ్ వేరియంట్లలో / రుచులలో అన్ని హెచ్ఏపి డైలీ & అరుణ్ ఐస్ క్రీమ్ రిటైల్ అవుట్‌లెట్‌లలో లభిస్తాయి.

# ఏపీ జెన్కో డిఎస్పీగా బలివాడ నాగేశ్వరావు

**విజయవాడ, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** ఏపీ జెన్కోలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డి ఎస్ పి) గా బలివాడ నాగేశ్వరావు సోమవారం గుణదలలోని విద్యుత్ సౌధా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన పార్వతీ పురం లో ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్ )వింగ్ లో డీఎస్పీగా పనిచేస్తూ ఏపీ జెన్కోలో డిఎస్పీగా బదిలీపై వచ్చారు. గతంలో నాగేశ్వరరావు ఆక్టోపస్, అప్పా, ఇంటెలిజెన్స్,గ్రే హౌండ్స్ వంటి పలు విభాగాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు.

# మధుమేహంను నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు కోల్పోయే ప్రమాదం



**విజయవాడ మేజర్ న్యూస్ :** మధుమేహ వ్యాధిగ్రస్తులు సకాలంలో క్రమం తప్పకుండా మధుమేహ పరీక్షలు చేయించుకోకుండా అశ్రద్ధ చేస్తే దయాబెటిక్ రెటినోపతి కారణంగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నదని విజయవాడ ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ వైద్యులు, విట్రియో రెటినల్ సర్వీసెస్ అసోసియేట్ ఆప్తాల్మాజిస్ట్ డాక్టర్ ఆదిత్య కపూర్ తెలియచేసారు. ఈ మేరకు సోమవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ భారతదేశం 17 శాతం మంది మధుమేహ వ్యాధిగ్రస్తులను కలిగి ప్రపంచ మధుమేహ రాజధానిగా పిలువబడుతున్నది అన్నారు. 2045 నాటికి భారతదేశంలో 125 మిలియన్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉంటారని కొన్ని నివేదికలు చెపుతున్నాయి, ఈ వ్యాధి నేత్ర సమస్యలను పెంచుతుందని ముఖ్యంగా దయాబెటిక్ రెటినోపతికి గురవుతారని 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 191 మిలియన్ల ప్రజలు దయాబెటిక్ రెటినోపతితో బాధపడతారని అంచనాలు ఉన్నాయని వివరించారు. దయాబెటిక్ రెటినోపతి వలన చూపు కోల్పోయే ప్రమాదముంది అన్నారు. టైపు 1 దయాబెటిక్ 5 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న రోగులలో 13 శాతం, 10 నుంచి 15 సంవత్సరాలు గా ఉన్న రోగులలో 90 శాతం దయాబెటిక్ రెటినోపతి రావచ్చునన్నారు. అలాగే టైపు 2 దయాబెటిక్ 5 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న రోగులలో 40 శాతం, 15 నుంచి19 సంవత్సరాలు గా ఉన్న రోగులలో 84 శాతం దయాబెటిక్ రెటినోపతి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దయాబెటిక్ రెటినోపతి ముందస్తు గుర్తింపు లక్షణాలు లేకుండా వృద్ధి చెందుతుందని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయటం వలన ఈ వ్యాధిని గుర్తించి చికిత్సను అందిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని వైద్యులు తెలిపారు. టైప్ 1 దయాబెటిస్ ఉన్న రోగులకు దయాబెటిస్ నిర్ధారణ అయిన 5 సంవత్సరాల తర్వాత సమగ్ర కంటి పరీక్ష చేయించుకోవాలని, టైప్ 2 దయాబెటిస్ ఉన్న రోగులకు దయాబెటిస్ నిర్ధారణ అయిన వెంటనే సమగ్ర కంటి పరీక్ష చేయించుకోవాలన్నారు. దయాబెటిక్ రెటినోపతి ప్రారంభంలో గుర్తించలేక పోయిన, కాలక్రమేణ దీని లక్షణాలు దృష్టి పైకి క్రిందకు ఊగుతున్నట్లు, మసకగా, చూపులో వ్యత్యాసం, చీకటిమయంగా, దృష్టిని కోల్పోవటం, వస్తువులు అస్పష్టంగా కనిపించటం వంటివి బయటపడతాయని చెప్పారు. మధుమేహం ఉన్నవారు దృష్టిని కోల్పోకుండా ఉండేందుకు రెటీనాలో వచ్చే మార్పులను గమనించుటకు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## ఆర్20 అల్ట్రాసౌండ్ సిస్టమ్‌ను ప్రారంభించిన శామ్‌సంగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, సాధారణ ఇమేజింగ్ కోసం తన సూపర్-ప్రీమియం, నెక్స్ట్-జనరేషన్ ఆర్20 అల్ట్రా సౌండ్ సిస్టమ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాధనాలు, అత్యుత్తమ ఇమేజ్ క్లారిటీ, వైద్యుడి సౌకర్యం, సామర్థ్యంపై దృష్టి సారించిన ఎర్గోనామిక్ డిజైన్‌ను కలపడం ద్వారా సాధారణ ఇమేజింగ్‌లో ఆర్20 ఒక పెద్ద ముందడుగుని సూచిస్తుంది. శామ్‌సంగ్ అత్యాధునిక క్రిస్టల్ ఆర్కిటెక్చర్ ఆధారంగా నిర్మితమైన ఆర్20, సాధారణ ఇమేజింగ్ అప్లికేషన్ల విస్తృత శ్రేణిలో అద్భుతమైన చిత్ర ఏకరూపత, రిజల్యూషన్, లోతైన వివరాలను అందిస్తుంది. దీని నెక్స్ట్-జెన్ ఇమేజింగ్ ఇంజిన్, శక్తివంతమైన జీపీయూ అల్ట్రా హై-డెఫినిషన్ ఓఎల్ఈడీ మానిటర్ కలయిక ప్రతి స్కాన్‌లో అత్యుత్తమ విజువలైజేషన్‌ను అందించి, క్లినిషియన్‌లకు మరింత డయాగ్నొస్టిక్ విశ్వాసాన్ని కల్పిస్తుంది.

## ఆర్థిక సహాయం అందజేత



**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోతు నాగ పండు సి ఆర్ పి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. వారి కుటుంబానికి యువ నాయకుడు గుగులోతు రమేష్ 75 కేజీల బియ్యం, యూత్ ఆధ్వర్యంలో 6000 నగదు మృతుని కుటుంబానికి అందించారు. సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్, జి నాగరాజు,బి శ్రీను, హరిబాబు,జి శంకర్, అనిల్, గోపిరాజు, చంటి, నాగేశ్వరావు,కిషోర్, మహేష్, జి లక్ష్మణ్ నాయక్, జమల, పలువురు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విశిష్టత పై వ్యాసరచన పోటీ



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెంలో భారత రాజ్యాంగ విశిష్టత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విశ్వజ్యోతి సంస్థ - ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ తెలుగు అధ్యాపకులు ముంగా జయరాజు, లిల్లమ్మ, చాట్ల విజయకుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో రంగాపురం కస్తూరిబాయి గాంధీ విద్యాలయం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయం నుండి 54 మంది పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 26 వ తేదీన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు ప్రత్తిపాటి పాల్‌ఇమ్మానుయేలు తెలిపారు.

## నేడు బాబా జన్మదిన వేడుకలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న సూఫి మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదర్ బాబా వారి జన్మదిన వేడుకలు జంపని దర్బార్లో మంగళవారం పీఠాధిపతి అత మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరి బాబా(నిజాం బాబా) వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ జన్మదిన వేడుకలు చీమలపాడు బాబా వారి దివ్య ఆశీస్సులతో ఇంతటి ఘనమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జన్మదిన వేడుకలు సందర్భంగా వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి బాబా వారి ఆశీస్సులు పొందాలన్నారు.



## గోశాల శంకుస్థాపనకు జడ్పీ చైర్మన్‌ను ఆహ్వానించిన హిందూ ఐక్యవేదిక సభ్యులు

పెడన, మేజర్ న్యూస్ : ఈనెల 27న గురువారం లోపాముద్ర గోశాల శంకుస్థాపన సందర్భంగా ఆ యొక్క కార్యక్రమానికి విచ్చేయాలని నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఉప్పాల రమేష్ (రాము), జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారికకు ఆహ్వాన పత్రిక అందించామని హిందూ బంధువుల ఐక్యవేదిక సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను హారిక ఇంటి వద్దకు వెళ్లి సభ్యులు అందించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ పట్టణంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయ సమీపాన నిర్మాణం చేపట్టనున్నామని చెబుతూ,కంచి కామకోటి మూలమ్నాన్ సర్వజ్ఞ పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు మన గోశాలకు లోపాముద్ర గోశాల అని నామకరణం చేసి యున్నారని తెలిపారు. కావున భక్తులు, హిందూ బంధువులు భారీ సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని గోమాత ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక బంధువులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం దళారుల పాలు చేసుకోవద్దు

**తేమ శాతం తగ్గించుకుని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోండి**

**చల్లపల్లి తహశీల్దార్ డి.వనజాక్షి**



చల్లపల్లి మేజర్ న్యూస్ : తుఫాను ఆందోళనతో రైతులు ధాన్యాన్ని దళారుల పాలు చేసుకోవద్దని చల్లపల్లి తహశీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి రైతులకు సూచించారు. సోమవారం జాతీయ రహదారిపై ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు, యంత్రంతో వరి కోతలు కోయిస్తున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. తుఫాను ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చన్నారు. హడావుడిగా కోతలు పూర్తి చేసిన వారు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు పంటను అమ్ముకోవ ద్దని చెప్పారు. ధాన్యం తేమ శాతం తగ్గించుకుని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని కోరారు. తేమ శాతంలో ఇబ్బందులు ఎదురైతే తమను సంప్రదించాలని సూచించారు.

## రేపు అడుసుమిల్లి జయంతి



గుడ్లవల్లేరు, మేజర్ న్యూస్: గుడ్లవల్లేరులో విద్యావ్యాప్తికి ఆద్యుడైన ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు స్వర్గీయ అడుసుమిల్లి అశ్వర్ధనారాయణమూర్తి జయంతి వేడుకలు స్థానిక పాలిటెక్నిక్ కాలేజీలో బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సోమవారం ఏఏఎన్ ప్రైవేట్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ వల్లూరుపల్లి రామకృష్ణ విలేకరులకు తెలిపారు. తొలుత అశ్వర్ధనారాయణమూర్తితో పాటు దివంగత వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించనున్నారని ఆయన చెప్పారు. వద్దులకు వస్త్రాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలను కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించనున్నామని పేర్కొన్నారు.

## అన్నదాత సుఖీభవ జమతో రైతుల్లో ఆనందం

**గుడ్లవల్లేరులో రైతన్నా మీకోసం డోర్ టు డోర్**



గుడ్లవల్లేరు నవంబరు 24 మేజర్ న్యూస్: మండలంలోని గుడ్లవల్లేరు గ్రామంలో రైతన్నా మీ కోసం డోర్ టూ డోర్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రతి ఒక్క రైతు రెండు విడతలు అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో నగదు జమ అవ్వడంతో ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, పిఏసిఎస్ అధ్యక్షులు యెనిగళ్ల నాగేశ్వరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు వల్లభనేని రంగబాబు, ఏఓ సునీల్, వీఆర్వో ప్రకాష్, వీపీఏ ప్రసన్న, సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.

# సమస్య పరిష్కారంలో ఉదాసీనతను విడనాడండి

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



విజయవాడ, నవంబర్ 24, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కరించడంలో అధికారులు ఉదాసీనతను విడనాడాలని ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టి చిత్తశుద్ధితో సమస్యలను పరిష్కరించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించడంలో ఉదాసీనతను విడనాడాలని త్రికరణ శుద్ధితో ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కార మార్గం చూపడం ద్వారా అర్జీదారుడు పిజిఆర్ఎస్పై పెట్టుకున్న ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషిచేయాలన్నారు. అర్జీలకు ఎండార్స్మెంట్ నెంబర్ ఇచ్చి పరిష్కరిస్తామని చెప్పి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసమో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం ఉండి కూడా దృష్టి పెట్టడం లేదని రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై దృష్టి పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించేదుకు అర్జీదారుడు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని సమస్య పరిష్కారంలో కింది స్థాయిలో జరుగుతున్న జాప్యాన్ని, అలసత్వం, అర్జీదారుడు పడుతున్న ఇబ్బందులు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు జిల్లా అధికారుల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు. ఈ విషయంలో ఎద్దైనా ఇబ్బంది ఉంటే ఆర్జీలో నమోదు చేసి తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటానని. కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా మొత్తం 182 ఆర్జీలు స్వీకరించగా వీటిలో రెవెన్యూ శాఖ 53, మున్సిపల్ 31, పోలీస్ 18, పంచాయతీరాజ్ 8, విద్య శాఖ 8, విద్యుత్ 7, విభిన్న ప్రతిభావంతులు 6, సర్వే 6, రవాణ 6, డిఆర్డిఏ 5, వైద్య ఆరోగ్య 5, హౌసింగ్ 3, అర్అండ్ బి 3, కో- ఆపరేటివ్ 2, సాంకేతిక విద్య 2, దేవాదాయ 2, సాంఘీక సంక్షేమం 2, మత్స్య, కార్మిక, డ్వామా, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, బిసి వెల్ఫేర్, పొల్యూషన్, ఎపిఐఐసి, ట్రెజరీ, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ, గనులు, బ్యాంకుకు సంబంధించి ఒక్కొక్క ఆర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, ఏసీపీ కె. వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ భగవాన్ సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలు



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : గంపలగూడెం మండలం సత్యాలపాడు లో శ్రీ భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాలు అంతర్జాతీయ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ తెలుగు కళా రత్న సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ యువి రత్నం, ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ధనాసి ఉషారాణి మాట్లాడుతూ అంతర్జాతీయ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఓ ప్రభంజనం సృష్టిస్తూ పలువురి మన్ననలను పొందుతూ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సత్యాలపాడు శ్రీ సత్యసాయి బాబా భజన మందిరంలో ప్రముఖులను దివ్య తేజము సాహిత్య సేవా పురస్కారం ప్రదానం చేశామన్నారు. పలు జిల్లాల నుండి 100 మంది కవులు కళాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు అన్నారు. పల్లె జానపదాలతో పౌరాణిక రంగస్థల సొగసులతో కార్యక్రమము జరిగిందని అన్నారు. ఏకపాత్ర అభినయాలు కాటి సీను బూసి రెడ్డి గయోపాఖ్యనము కృష్ణుడు సింహాచల నాయుడు వారణాసి పరదేశి హరిచంద్ర వీరబాబు పాత్రలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బి గోపాలకృష్ణ సాయి రిటైర్ తహసిల్దార్ రామచంద్ర రాజు ఉయ్యూరు అనసూయ పరువులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు సేంద్రీయ ఎరువులపై దృష్టి పెట్టాలి

పెడన, మేజర్ న్యూస్ : ప్రతి రైతు రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి పెట్టి నీటి వినియోగంలో కూడా పొదుపు ఎంతైనా అవసరం ఉందని నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మండల పరిధి నందమూరు గ్రామంలో రైతన్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గ్రామంలో రైతుల ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్లపై ఆరా అరతీసి అనంతరం పశువుల ఆసుపత్రి సందర్శించారు.అనంతరం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అన్నదాత సుఖీభవ సథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పి.యం. కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఆగస్టు 2, 2025న మొదటి విడతగా 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.3174.43 కోట్లు (కేంద్ర & రాష్ట్ర నిధులు) జమ చేశాం. రెండో ఎడతగా నవంబరు





19, 2025న 46,85,838 రైతుల ఖాతాల్లో రూ. 3135.01 కోట్లు (కేంద్ర & రాష్ట్ర నిధులు) జమ చేయడం జరిగింది. రైతులకురైతులకు సబ్సిడీ బై వ్యవసాయ పనిముట్లను అందించడం 2025–26 లో రూ. 164.158 కోట్ల రాయితీ నిధులతో రైతులకు పనిముట్లు పంపిణీ,. రూ.80 కోట్ల రాయితీ నిధులతో 80% రాయితీపై 1000 కిసాన్ డ్రోన్ లతో కూడిన గ్రామస్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకులను ఏర్పాటు చెయ్యబోతున్నాం. ఖరీఫ్ 2024 లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 6 లక్షల మంది రైతుల నుంచి 8282కోట్లతో కొనుగోలు చేశాం. 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేశాం. అలాగే రబీ 24–25 లో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.4,575 కోట్లు చెల్లించాం. బాల బాలికల ఆరోగ్యం దృష్ట్యా స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్వానికి రాకుండా కోతలు కోయ్యొద్దు







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వరి పంట పక్వానికి రాకుండా రైతన్నలు కోతలు కొయ్యవద్దని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. రైతాంగానికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులందరం సహాయంగా ఉంటామన్నారు. గుడ్లవల్లేరు మండలం శెరికల్వపూడి గ్రామంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. గ్రామ రైతు సురక్ష కేంద్రంలో రైతాంగంతో ఎమ్మెల్యే రాము సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శెరికల్వపూడి గ్రామంతో పాటుగా సమావేశంలో పాల్గొన్న పరిసర గ్రామాల రైతులు ఎమ్మెల్యే రాముకు సమస్యలు తెలియచేశారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాము సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం త్రాగునీటి సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీసుకురావడంతో గ్రామంలోని హెడ్ వాటర్ వర్క్స్ ను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. త్రాగునీరు సరఫరా చేసే మోటార్ పనిచేయకపోవడానికి గుర్తించిన ఎమ్మెల్యే 24 గంటల్లోపు మోటార్ రిపేర్ పూర్తి చేసి గ్రామస్తులకు త్రాగునీటి సరఫరా చేయాలని అధికారులకు చెప్పారు. అనంతరం శెరికల్వపూడి, పరిసర గ్రామాల్లో రోడ్లపై ఆరపెట్టిన ధాన్యపు రాశులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతాంగానికి తాను అన్ని విధాలుగా సహాయంగా ఉంటానని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన గంటల వ్యవధిలోని రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రైతులకు సమస్యలు వచ్చినప్పుడు అలసత్వం లేకుండా ఉద్యోగులు పనిచేయాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఎమ్మెల్యే పర్యటనలో ఎంపిడిఓ ఇమ్రాన్, తహశీల్దార్ బి. లోకరాజు, ఏఓ అగ్రికల్చర్ లోయ సునీల్, ఆర్ఐ హనుమంతరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, బ్యాంక్ చైర్మన్ అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు చలసాని శ్రీధర్, కొడాలి రామరాజు, అట్లూరి స్వరూప్, కాటూరి కిషోర్, అట్లూరి మురళి, దత్తు, కలపాల వెంకటేశ్వర రావు, జగ్గయ్య, చంటి, రాజారావు, సత్య సాయి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందనుకోవాలా?





**భక్తులపై భారం పెరిగిందని బాధపడాలా?**

**ఇది గ్రామదేవత పైడమ్మ తల్లి జాతర ఆశీల పాటల పరిస్థితి**

**పెడన, మేజర్ న్యూస్:** గ్రామదేవత శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాల ఆశీల పాటలు విపరీతంగా పెరగటం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని సంతోషించాల లేదా భక్తులపై భారం పెరిగిందని బాధపడాలా అనే పరిస్థితులు పట్టణ ప్రజలు ఉన్నారు. ఏటా జరిగే ఈ జాతర మహోత్సవాలకు వివిధ రకాల పాటలను ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు బహిరంగవేలం నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన వేలంపాటలలో పట్టణంలో రెండు ప్రధాన పార్టీలకు చెందిన వర్గాలు పాల్గొని పోటా పోటీలుగా ఆశీల పాట పెంచడంతో భక్తులపై, జాతర మహోత్సవంలో ఏర్పాటు చేసుకునే అంగళ్ళ యజమానులపై తీవ్రంగా భారం పడటంతో జాతర మహోత్సవాలు ప్రతి ఏటా తగ్గుముఖం పడుతున్నాయని పట్టణ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ, చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కువగా చేనేత కలంకారీ పరిశ్రమలపై ఎంతో మంది ఆధారపడి జీవిస్తున్నారు వీరందరూ జాతర మహోత్సవాలలో సరదాగా గడపటానికి భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో బాధపడుతూ వెను తిరుగుతున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 50% ఎక్కువ ఆశీల పాటలు పెరగడంతో పరిస్థితి అగమ్య గోచారంగా ఏర్పడుతుంది. మొక్కుబడులు తీర్చుకునేవారు వాళ్లకు గొర్రెపోతులకు సిడిబళ్ళకు అంతంత రుసుములు చెల్లించాలంటే భయపడే పరిస్థితిలో ఏర్పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా అంగళ్లకు సంబంధించిన ఆసీల పాట వాయిదాల మీద వాయిదాలు పడటంతో అసలు ఎంతకు ఎవరితోనని అసలు ఎంతకు వెళుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ అధిక పాటల వల్ల అంగళ్లు ఏర్పాటు చేసుకునే యజమానులు వాటి భారాన్ని ప్రజలపై మోపుతారని అంటున్నారు.

### ఇంటిపన్ను వసూళ్లు వేగవంతం

**గుడ్లవల్లేరు నవంబరు 24 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక గ్రామ పంచాయితి ఇంటిపన్ను వసూళ్లను వేగవంతం చేశారు. సోమవారం పంచాయితి పరిధిలోని ఇంటి పన్నులను స్వర్ణ పంచాయితి యాప్ ద్వారా వసూలు చేశారు. ఇంటిపన్ను వసూళ్లను పూర్తి స్థాయి నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తెలిపారు.

### రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం లోని లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడాప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం సోమవారం ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ఫుట్ బాల్ క్రీడా కారులను అభినందించారు. విద్యాదాత లకిరెడ్డి హనిమిరెడ్డి, లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

### గోనేలు, లారీలు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** మండలంలో యంత్రాల ద్వారా వరిపంట నూర్పుళ్ళు జరుగుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరిపడ గొనే సంచులు, సకాలంలో ధాన్యం బస్తాలు మిల్లు కు పంపడానికి లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలనిఎ.పి కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణ రావు డిమాండ్ చేశారు. మండలానికి కావాల్సిన గోనె సంచులు ఇండెంట్ అధికారులు పెట్టిన మండలం లో ఉన్న అన్ని కోనుగోలు కేంద్రాలకు నేటికి సంచులు రాని పరిస్థితి ఏర్పడింది. మరొక పక్క వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. యంత్రాల ద్వారా వరిపంట నూర్పిడి జరిగిన ధాన్యం రైతులకు సరిపడ గొనే సంచులు అందుబాటులో ఉంచాలని, కాటా వేసిన ధాన్యాన్ని మిల్లుకు సకాలంలో చేరవేయటానికి లారీలు కొరత లేకుండా చేయాలని శీలంనారాయణరావు డిమాండ్ చేశారు.

## రైతులూ ఆందోళన చెందొద్దు - ధాన్యం తరలింపుకు చర్యలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ నవంబరు 24 :** గుడ్లవల్లేరు మండలం లోని రైతులందరూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మీరు పండించిన ధాన్యమును జిపిఎస్ ఉన్న వాహనముల ద్వారా మిల్లులకు తరలించవలెనని, గన్నీ బ్యాగ్స్ (గోనె సంచులు) మండలములోని ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో వుండియున్నవని తహశీల్దార్ బి.లోకరాజు తెలిపారు. ధాన్యము తరలించుటకు వాహనాలు అందుబాటులో లేనియెడల వాతావరణ పరిస్థితుల రీత్యా మీ గ్రామములలో ఏమైనా ధాన్యం రోడ్లపై ఆరపెట్టి ఉంటే ఆందోళన చెందవద్దని, వాహన సదుపాయము ఏర్పాటు చేసి దాన్యమును రైస్ మిల్ వద్దకు రవాణా చేయుటకు ఏమైనా యిబ్బందులు వున్నయెడల మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు తహశీల్దార్ బి.లోకరాజు (9908664630), వ్యవసాయ అధికారి ఎల్. సునీల్ (8331056821)లకు, అదేవిధంగా ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు గజ్జల జీవన జ్యోతి (శేరికలవపూడి 9248569670), షేక్ సూరజ్ (చంద్రాల 9951078752), కనపర్తి సుధాకరరావు (కౌతవరం-1 953336929), మేకల సౌజన్య (కౌతవరం - 2 8340869557), కలగాని వినోద్ కుమార్ (డోకిపర్రు - 2 7675898466), కాకర్ల స్వాతి (డోకిపర్రు-1 8143939 577), మొహమ్మద్ ఇమ్రాన్ (కూరాడ 7842736456), ఎం. శ్రీకాంత్ (విన్నకోట 7702047577), శ్రీకాకులపు లక్ష్మి ప్రసన్న (గుడ్లవల్లేరు - 1 7993781949), పల్లిపాముల దాసు (పెంజెంద్ర 92925064 45), కోటంశెట్టి వెంకటేష్ (పురిటిపాడు 9985333534), జయమంగళ కనకదుర్గ (వెణుతురుమిల్లి 6301031715), పాశం అశ్విని (శేరిదగ్గుమిల్లి 9494473476), మల్లాది నాగరాజు (వడ్లమన్నాడు 9491943112), కె. సురేష్ (వేమవరం 8179801218), డి. ప్రదీప్ (అంగలూరు 9133065593) లకు సమాచారం తెలియచేసిన యెడల ధాన్యం తరలింపుకు తగు చర్యలు చేపడతామని తహశీల్దార్ లోకరాజు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ హనుమంతరావు, విఆర్వోలు, విఏఏలు పాల్గొన్నారు.



### రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మండలం లోని చెవుటూరు గ్రామంలో మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభం చేయగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, నాగార్జున సాగర్ కాలువ డిసి చైర్మన్ ఉమ్మడి వెంకటస్వామి, చెవుటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పామర్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు నక్కనబోయిన సాంబయ్య, రైతు సోదరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సరే రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులను రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగిందని, వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు పంచ సూత్రాలను ప్రవేశ పెట్టడం జరిగింది, ఈ పంచ సూత్రాలపై అధికారులు రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

### వైద్యశిబిరంలో 250 మందికి ఉచితంగా పరీక్షలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో సోమవారం ఎముకుల బలహీనతను గుర్తించే బోన్ మినరల్స్ డెన్సిటీ (బీఎండీ) పరీక్షను 250మందికి ఉచితంగా చేశారు. ఫోర్బ్స్ కంపెనీ ఆధ్వర్యంలో సీఆర్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన శిబిరానికి విశేష స్పందన లభించింది. 50 సంవత్సరాలు దాటిన వారిలో వచ్చే అస్టియోపో రోసిస్ ను నిర్ధారించేందుకు బీఎండీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు. ఎంతో ఖరీదుతో కూడుకున్న పరీక్షలను ఉచితంగా చేయగా, డాక్టర్ తమ్మన సాయి మణికంఠ పరీక్షలు నిర్వహించి మందులు అందించటంతోపాటు ఆహార నియమాలను తెలియచేశారు. సీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు పరుచూరి శ్రీనివాసరావు, అడ్డాడ ప్రసాద్ బాబు లు పర్యవేక్షిం చారు.



## యార్లగడ్డలో రైతన్న నేస్తం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రైతుల అభివృద్ధే ధ్యేయంగా, అధునాతన సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి రైతుల నికర ఆదాయం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందనీ, ఈ క్రమంలోనే రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టినట్లు ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. చల్లపల్లి మండలం యార్లగడ్డలో జరిగిన కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఏఎంసీ చైర్మన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మండలంలోని 11 రైతు సేవా కేంద్రాల పరిధిలో 29వ తేదీ వరకు ప్రతిరైతుకు పం చసూత్రాలపై అవగాహన కల్పించనున్నట్లు ఏవో కె. మురళీకృష్ణ తెలిపారు. రైతులకు అందుతున్న పథకాలు, కావాల్సిన వనరుల పట్ల సమగ్ర సర్వేను యాప్ ద్వారా చేపట్టి, డిసెంబరు రెండవ తేదీ సేకరిం చిన సమాచారం పరిశీలించి 3న గ్రామస్థాయిలో వర్క్షాపు నిర్వహించి రాబోయే మూడు పంట కాలాలకు తగిన కార్యాచరణ రూపొందించటం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు తొట్టెంపూడి రాధాకృష్ణయ్య, మాజీ సర్పంచ్ బొబ్బా కృష్ణారావు, ఏఎంసీ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, వీఆర్వో ఎం. అమలేశ్వరరావు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు. వక్కలగడ్డలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మల్లు పెద్ది దుర్గామహేష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రైతన్నా మీకోసం..



**మొవ్వ మేజర్ న్యూస్:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 24వ తేది నుంచి డిసెంబర్2వ తేది వరకు తొమ్మిది రోజులపాటు గ్రామాల్లో నిర్వహించే" రైతన్నా మీకోసం"సోమవారం ప్రారంభించారు. మండలవ్యవసాయ అధికారి బి సురేష్ బాబు నాయక్ పర్యవేక్షణలోవ్యవసాయ శాఖ,పశుసంవర్ధకశాఖ, రెవెన్యూ శాఖ, సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సిబ్బంది బృందంగా ఏర్పడి డోర్ టు డోర్ క్యాంపెయిన్ గా రైతుల ఇండ్లకు వెళ్లి వారి దగ్గర నుంచి వివిధ రకాల సమాచారాన్ని సేకరించడం ప్రారంభించారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని పెదసనగల్లు గ్రామాల్లో వ్యవసాయ శాఖ సహాయకులు కే రాజేష్, వీఆర్వో కెపి నెహ్రూ, జె.వి.వో. బి సుధాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కే వరలక్ష్మి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ ఓ.బిందు ల బృందం రైతుల వద్దకు వెళ్లి ప్రకృతి వ్యవసాయం, బిందు సేద్యం, నీటి పొదుపు, వ్యవసాయ పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలను రైతులకు వివరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అందించి సందేశాన్ని వినిపించారు. మండలంలోని 21 గ్రామాలలో గల 16 సచివాలయాలలో ఈ కార్యక్రమాలను ప్రారంభించారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహణ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** "రైతన్న మీ కోసం" కార్యక్రమం పమిడిముక్కల మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించారు. తాడంకి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భార్గవి, వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ గవాస్కర్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. వ్యవసాయాన్ని సంక్షోభం నుండి సంక్షేమం దిశగా మళ్లించేందుకు వివిధ కార్యాచరణ విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కింది అంశాలపై దృష్టి సారిస్తోందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి మద్దతు, పాడి రైతులకు అండ తదితర పథకాలను అమలుచేస్తుందన్నారు. ఈ పథకాల ద్వారా రైతులను ఆదుకుని, వారికి వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పరిచయం చేసి, ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

# బొబ్బర్లంక గ్రామంలో దారుణం







**మోపిదేవి మేజర్ న్యూస్ :** కోనేరు మాధవికి చెందిన పొలం దగ్గర ఉన్న షెడ్డుకు నిప్పంటించి, సుమారు 1500 ఎదురు వాసాలను ప్రత్యర్థులు దగ్ధం చేశారు. అదే గ్రామానికి చెందిన బలా రామకృష్ణ ప్రసాద్, అతని కుమారులైన బాల తేజ, భార్గవ్‌లతో వ్యవసాయ భూములకు సంబంధించిన వివాదాలు ఉన్నాయి. గత శనివారం బాధితురాలు కోనేరు రామకృష్ణారావు, మాధవిని చంపివేస్తానని బలా రామకృష్ణ, అతని కుమారులు బెదిరించినట్లు, తనకు ప్రాణ హాని ఉందని, వారి నుండి రక్షణ కల్పించాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు కోనేరు మాధవి ఫిర్యాదు చేశారు. బాధితురాలు కోనేరు మాధవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆగ్రహించిన బలా రామకృష్ణ, అతని కుమారులు కలసి కోనేరు రామకృష్ణారావు, మాధవి పొలంలోని 1500 ఎదురు వాసాలను షెడ్డును విద్యుత్ వైర్లు, తగులబెట్టి, ట్రస్ఫార్మర్ను ధ్వంసం చేసినట్లు బాధితులు వాపోతున్నారు. తనకు ఆస్తి నష్టం కలిగించడంతో పాటు తనను చంపివేస్తానని బెదిరిస్తున్న బలా రామకృష్ణ ప్రసాద్, అతని కుమారులైన బాల తేజ, భార్గవ్ లను పోలీసులు అరెస్ట్ చేసి తనకు రక్షణ కల్పించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోనేరు రామకృష్ణారావు, మాధవి మీడియా ముఖంగా వేడుకుంటున్నారు.

# జి.కొండూరులో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని జి కొండూరు గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన రైతన్న! మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు లకు వ్యవసాయం గిట్టు బాటు అయ్యేలా ఆధు నిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత జోడించేలా, శాస్త్రీయ వ్యవసాయం తోనే, రైతు కు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తే, భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది, రైతు బజార్లో ప్రకృతి వ్యవసాయ, ఉత్పత్తులను మరింతగా ప్రమోట్ చేయడానికి అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ముందుండి నడుపుతుందని ఇంటింటికి వెళ్లి రైతులకు తెలియజేశారు. రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో కార్యాచరణ ఉన్నరైతన్నా! మీకోసం పత్రాన్ని రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యూరు నరసింహారావు, జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయకుమార్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు, పటా పంచుల నరసింహారావు, కందుల విశ్వ కుమార్, పజ్జురు సాంబశివరావు, బాదినేని సీతారామరాజు, బూర్సు శివ, పజ్జూరు శీను, పరంధామయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అగ్రికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే మండలి





**నాగయలంక నవంబర్ 24 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో పవిత్ర కృష్ణా నది తీరాన కలియుగ దైవం శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన సన్నిధిలో వేంచేసి ఉన్న కృష్ణవేణి మాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించి కృష్ణవేణి మాతకు చీరలు అలంకరణంగా నదిగర్భములో మరొకవైపున గల బాపట్ల జిల్లా బొబ్బర్లంక నది ఒడ్డున ఉన్న ఇసుకపాయల వరకు అమ్మవారికి అలంకార అర్థం అలంకారార్థం భక్తుల సహాయ సహకారాలతో అమ్మవారికి సమర్పించిన చీర శారీలను పసుపు కుంకుమలను నైవేద్యముగా ఉంచి అలంకణ నియమిత్వం కృష్ణా నదిలో అమ్మవారికి సమర్పించిన చీర సారే లను భక్తుల దర్శనార్థం గలగల పారేటి ( క్రిష్ణానది) కృష్ణవేణి మాతకు అలంకరణ చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ యువజన నాయకులు మండలి వెంకట్రామ్(రాజబాబు) కమిటీ సభ్యులు పాల్గొనినారు. మెయిన్ సెంటర్ నుండి చీర సారే లను పసుపు కుంకుమ నైవేద్యములను భక్తుల సహాయ సహకారములతో భక్తులతో కలిసి అవనిగడ్డ నుండి విచ్చేసిన ఎస్ వి ఎల్ కాలేజ్ విద్యార్థిని లు పాల్గొని కృష్ణానది ఒడ్డున వేంచేసి ఉన్న కృష్ణవేణి మాతకు పురోహితులు సాయి శిష్య బృందమచే వేదమంత్రోచరణముల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమానికి విచ్చేసిన పురోహితులు స్వామీజీలు మండలి బుద్ధ ప్రసాద్ సతీ సమేతంగా ప్రారంభోత్సవం గావించి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు. తదానంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినారు.





## బాండ్ గడువు ముగిసింది డబ్బులు ఎలా వస్తాయి?

### కలెక్టర్ డీ కే బాలాజీకి మీ కోసంలో అర్జీ పెట్టుకున్న మహిళ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బాండ్ గడువు ముగిసింది డబ్బులు ఎలా వస్తాయి 20 సంవత్సరాల క్రితం హైదరాబాద్ ఎల్ఐసి (పి అండ్ జి ఎస్) సహకారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కుటుంబంలో ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నవారికి క్రొత్త బాలిక సమురక్షణ క్రింద 2005 లో మహిళా అభ్వివృద్ధి శిశు సంక్షేమ శాఖ అప్పటి కలెక్టర్ నవీన్ మిట్టల్ ఆధ్వర్యంలో ధ్రువపత్రం అరులైన ప్రతి ఒక్కరికి అందజేశా రు. సోమవారం అడపా వసంత అనే మహిళ బాండ్ ముగియడంతో ఎవరిని సంప్రదిం చాలో తెలియక మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ డీ కే బాలాజీకి అర్జీ పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ డబ్బులు వస్తాయి అని తెలిపారు.

# కోహన్స్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేటకు నూతన శోభ



## పార్కు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ పనులకు స్థల పరిశీలన

**జగ్గయ్యపేట, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 1వ వార్డులో ఉన్న మున్సిపల్ స్థలంలో కోహన్స్ వారి ఆధ్వర్యంలో నూతనంగా పార్కు, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, ఓపెన్ జిమ్ వంటి ప్రజలకు ఉపయోగపడే సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పనుల ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని సోమవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కలిసి పరిశీలించారు. పట్టణ ప్రజలకు, ముఖ్యంగా 1వ వార్డు నివాసితులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. స్థల పరిశీలన సందర్భంగా, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ మున్సిపల్ స్థలంలో అన్ని వసతులతో కూడిన అత్యాధునిక పార్కు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానికులకు చక్కటి వినోద కేంద్రం, వ్యాయామ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. గ్రీనరీని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా కృషి చేయవచ్చని తెలిపారు. కోహన్స్ సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డులలోనూ మౌలిక వసతులు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ పార్కు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు స్థానిక ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ పనుల నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల మున్సిపల్ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, ఇతర మున్సిపల్ సిబ్బంది, అలాగే కోహన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని అంశాల్లో ప్రతిభ చూపాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు పలు అంశాల్లో కూడా ప్రతిభ చూపాలని స్థానిక జవ్వారుపేటలోని శ్రీ వేంకటేశ్వర హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మేకా సత్యన్నారాయణ అన్నారు. ఇటీవల జరిగిన పలు విద్యావిషయక పోటీలో ప్రతిభ కనబర్చి బహుమతులు, ప్రశంసా పత్రాలను పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక సత్యసాయి సేవా సంస్థ నిర్వహించిన పలు పోటీల్లో స్కూల్ విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులను పొందారు. అలాగే 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన పలు పోటీల్లో కూడా 35 మంది విద్యార్థులు బహుమతులు, ప్రశంసా పత్రాలు పొందారు. ఈ విద్యార్థులను కూడా ఆయన అభినందించారు. చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, శ్లోకాలు, రంగవల్లులు, మెహందీ, దేశభక్తి గీతాలు తదితర పోటీల్లో ఈ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను పొందారు. ప్రతిభ చాటిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుని నాగలక్ష్మిని సత్యనారాయణ అభినందించారు.

# పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లాను వినూత్న కార్యాచరణ







**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి సమస్యల పరిష్కారంతో పాటు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో టీమ్ ఎన్‌టీఆర్‌తో కలిసి తనదైన పనితీరుతో గుర్తింపు సాధించారు డా. జి.లక్ష్మీశ. జిల్లాలో సేవారంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలున్న నేపథ్యంలో జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. ఇందులో భాగంగా టూరిజం ప్యాకేజీల వివరాలతో త్వరలో ఆంధ్రా ట్యాక్సీ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నారు. జిల్లాలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, హిస్టారికల్ పర్యాటకానికి కూడా మంచి అవకాశాలున్నాయి. కొంత మంది యువతీయువకులను గుర్తించి గైడ్లుగా శిక్షణ కూడా ఇచ్చారు. వివిధ పర్యాటక ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా, మరుగుదొడ్లు, రహదారులు వంటి ప్రాథమిక మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నారు. పర్యాటకులకు ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఏకీకృత వేదికగా సేవలందించనుంది. కొత్త ఏడాదికి కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కూడా అందుబాటులోకి వస్తుంది. యోగాంధ్రలోనూ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సారథ్యంలో రెండు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు సాధించి యోగాంధ్ర స్ఫూర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షలాది భక్తులు దసరా ఉత్సవాలకు తరలి వచ్చినప్పటికీ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

### సుస్థిర ఆర్థిక వృద్ధి దిశగా..

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు చేస్తున్న కృషిలో భాగంగా 18.5 శాతం ఆర్థిక వృద్ధికి కృషిచేస్తున్నారు. తలసరి ఆదాయంతో పాటు జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో ప్రగతికి సమగ్ర కార్యాచరణతో పనిచేస్తున్నారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 563 కీలక ప్రగతి సూచికల్లో (కేపీఐ) అభివృద్ధికి కృషిచేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు రానుంది. ఇప్పటికే విజయవాడ సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులకు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపనలు జరిగాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి వీటి కార్యకలాపాలు ప్రారంభమయ్యే లా చొరవ చూపుతున్నారు. జిల్లాలో హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు గ్రామం యూనిట్‌గా లక్ష్యాలను నిర్దేశించి.. 25 శాతం ఉన్న హరిత విస్తీర్ణాన్ని దశల వారీగా 33 శాతానికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది తమ కాళ్లపై తాము నిలబడటమే కాకుండా మరో పది మందికి ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ సంఘాల్లోని ఫ్యాషన్ డిజైనర్ల ఉత్పత్తులతో ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేసేందుకు చొరవచూపుతున్నారు.

### ఆరోగ్యానికి, ప్రజా భద్రతకు పెద్దపీట..

ప్రజల ఆరోగ్యానికి, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. ప్రతి ఆసుపత్రిలో అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారు. ఎ.కొండూరు ప్రజల చిరకాల వాంఛ అయిన పూర్తిస్థాయిలో కృష్ణాజలాలను కొత్త సంవత్సరంలో పంపిణీకి పూర్తి సన్నద్ధంగా ఉన్నారు. కిడ్నీ వ్యాధులకు అడ్డుకట్ట వేసేందుకు ఈ జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టు ఎంతో సహకరించనుంది. వ్యాధి నిర్ధారణ సేవలతో పాటు డయాలసిస్ సేవలపైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. ప్రత్యేక అధికారుల బృందాలతో నిరంతరం హాస్టళ్లను తనిఖీ చేస్తున్నారు. అదేవిధంగా ప్రజా భద్రతా చర్యల్లో భాగంగా ఆలయాలతో పాటు సినిమాహాళ్లు, పెట్రోల్‌బంక్‌లు తదితరాలను ఎప్పటికప్పుడు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.

### కొత్త ఆవిష్కరణలకు ఆర్‌టీఐహెచ్ చేయూత..

యువతరం కొత్త ఆలోచనలను పరిశ్రమల స్థాపన దిశగా నడిపించేందుకు రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) చేయూతనందిస్తోంది. ఇంక్యుబేషన్, ఆర్థిక మద్దతు, శిక్షణ, మార్కెటింగ్ ఇలా వివిధ అంశాల్లో ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ హబ్ స్పోక్ ఇందుకు సహాయసహకారాలు అందిస్తోంది. ఈ స్పోక్ కార్యకలాపాలపై కలెక్టర్ లక్ష్మీశ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బొడ్డపాడు గ్రామంలో బాణావతుల లక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును పామర్రు శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా సోమవారం అందజేశారు. సోమవారం ఆయన స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి 25,166 రూపాయల చెక్కును అందించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ మండలకి నివాళులర్పించిన పాస్టర్ల సంఘం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉప్పెన ప్రభావిత దివిసీమ పునర్నిర్మాణంలో భాగస్వాములైన దేశ, విదేశ క్రిస్టియన్ సంస్థలకు మార్గదర్శకత్వం చేసిన గొప్ప నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని పాస్టర్ల సంఘం ప్రతినిధులు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం స్థానిక వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బొంతు సుకుమార్, లాజరస్, జీవన్ ప్రసాద్, మోహనరావు, అంద్రెయ, స్టీవెన్సన్, రవిపాల్, విలియం కేరి, పరశురామ య్య పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కమిటీ మతి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టి బాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సౌర శక్తిని వినియోగించుకోండి



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** సోమవారం గూడూరు రోడ్ లో గల సోలార్ విజన్ ఎనర్జీ కార్యాలయాన్ని ప్రముఖ న్యాయవాది సంఘ సేవకులు లంకిశెట్టి బాలాజీ ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా సోలార్ వినియోగం రోజురోజుకి పెరుగుతుందని ఆయన అన్నారు.కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పియం సూర్య ఘర్ యోజన పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని అతి తక్కువ పెట్టుబడితో 25 సంవత్సరాల వారంటీతో ఈ పథకం దేశ వ్యాప్తంగా ఎన్నో సేవలందిస్తుందని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు సౌర శక్తిని వినియోగించుకోవాలని అన్నారు. సోలార్ ఇంటి నిమిత్తం కాకుండా వాణిజ్య వ్యాపారాలకు కూడా బాగా ఉపయోగపడుతుందని అన్నారు.ఎస్సీ,ఎస్టీ కులాలకు మరింత ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సోలార్ విజన్ ఎనర్జిస్ ప్రొపెటర్ మొహమ్మద్ ఉస్మాన్ భాషా,కాళీ బేకరీ కోటి,బీజేపీ రాము,శ్రీధర్,స్మైల్ మోహన్ తుమ్మల వర ప్రసాద్,అంకాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయకి 1లక్ష 30వేలు విరాళం



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బాపులపాడులో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి, మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి దాత విరాళం అందజేశారు.అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష 30వేలు, మల్లిఖార్జునస్వామి ఆలయ అభివృద్ధికి రూ.10116 విరాళాన్ని అభివృద్ధి కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు.హైదరాబాద్కు చెందిన మొవ్వా కృష్ణప్రసాద్, ప్రీతి దంపతులు విరాళాన్ని కమిటీ సభ్యులు గూడవల్లి చిన్నా, గూడపాటి రత్నశేఖర్లకు అందజేశారు. దాతలకు మల్లిఖార్చునస్వామి వారి శేషవస్త్రాన్ని అందజేసి వేదాశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో మొవ్వ ధర్మారావు, భారతి, గూడపాటి రత్నశేఖర్ దంపతులు పాల్గొన్నారు.

# అన్నదాతల సాధికారతకు రైతన్నా.. మీకోసం..



## డిసెంబర్ 2వ తేదీ వరకు నిర్వహణ

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** అన్నదాతల సాధికారత లక్ష్యంగా సోమవారం నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు "రైతన్నా! మీకోసం.. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో రైతన్నా! మీకోసం... పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్ధిక సాధనానికి మూల స్థంభమైన వ్యవసాయ రంగ పరిపుష్టికి, స్వర్ణాంధ్ర ఏ2047 సాధనకు, రైతును రాజును చేసేందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు అద్దం పడుతూ రాష్ట్రంలోని అన్ని రైతుసేవాకేంద్రాల పరిధిలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, వ్యవసాయ అనుబంధ శాఖలు, శాస్త్రవేత్తల సమన్వయంతో 24.12.2025 నుండి 02.12.2025 వరకు " రైతన్నా! మీకోసం " కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి రైతులను ప్రత్యక్షముగా కలిసి ముఖ్యమంత్రి సందేశం,, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలుపుతూ కరపత్రం అందజేయడంతో పాటు, ముఖాముఖి చర్చ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా కొత్త ఆలోచనలు పంచుకుంటూ, మార్పునకు నాంది పలకడానికి,, రానున్న ఐదు సం.ల్లో స్వర్ణాంధ్ర దిశగా ఐదు విధానాలతో కార్యాచరణ రూపొందించడానికి, అమలు చేయడానికి ప్రభుత్వానికి అన్నదాతల తోడ్పాటు కోసం ఈ కార్యక్రమము ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, వ్యవసాయంలోకి సాంకేతికతను చొప్పిం చడం, పండించిన పంటల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఇవి సాధిం చడానికి ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ- పియమ్ కిసాన్, రాయితీపై విత్తనాలు లాంటి తదితర ఆర్ధిక మద్ధతు కల్పించడం వంటి అంశాల గురించి ప్రతీ రైతుకు తెలియజేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రముం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవ సాయంతో పాటు, ఉద్యానపంటల సాగు విస్తీర్ణం పెంచడం, ప్రకృతి వ్యవసా యాన్ని ప్రోత్సహించడం, సమర్ధ నీటి వినియోగానికి ప్రతి నీటిబొట్టును సద్వినియోగ పరచడానికి బిందు సేద్యాన్ని ప్రోత్సహించడం, వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాయితీపై కంబైన్డ్ హార్వెస్టర్లు, డ్రోన్లను అందిం చడం, ధాన్యం కొనుగోలు చేయడం, పంటల సాగులో కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా మరింత కచ్చితమైన సమాచారంతో చీడపీడల నుండి నష్ట నివారణ, తద్వారా ఖర్చులు తగ్గించడం, చేపల రొయ్యల పెంప కందార్లకు రాయితీపై విద్యుత్ సరఫరా చేయడం, ప్రతి నియోజకవర్గంలో రైతు బజార్లు, పట్టణ ప్రాంతంలో మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేయడం లాంటి ప్రభుత్వం అందించే వివిధ ప్రోత్సాహాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.

# జిల్లా పరిషత్ భూమికి హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అధికారులు



**జగ్గయ్యపేట, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** పట్టణంలో కోదాడ రోడ్డు గల పుట్ట బజార్ వద్ద సర్వే నెంబర్ 164/2 లో 70 సెంట్ల జిల్లా పరిషత్ భూమి లో గల ప్రైవేటు వాటర్ ప్లాంట్,బడ్డి కొట్టు,నిర్మాణం, స్వయంభూ విజయ గణపతి స్థలాలలో ఉన్న అక్రమ నిర్మాణాలకు "ఈ స్థలం కృష్ణా జిల్లా పరిషత్ యాజమాన్యమునకు చెందిన ఆస్థి అని దీనిని ఎవ్వరు అన్యాక్రాంతం చేయరాదని అందుకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును "అని హెచ్చరికలతో కూడిన ఫ్లెక్సీలు అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. దీనితో స్వయంభూ శ్రీ విజయ గణపతి ఆలయ భక్త బృందం వచ్చిన అధికారులను శ్రీ విజయ గణపతి ఆలయం అభివృద్ధి భక్తులు అభివృద్ధి చేస్తుంటే ఇదేమి పని అని నిలదీసారు.ఇదే స్థలంలో వాటర్ వ్యాపారం,బడ్డి కొట్టు అక్రమ నిర్మాణాలు అధికారులకు కనబడలేదా అని వారు ప్రశ్నలు లేవనెత్తారు.స్వయంభూగా వెలసిన శ్రీ విజయ గణపతి ఆలయ ప్రాంగణ స్థలాన్ని భక్తుల అభివృద్ధి చేస్తుంటే వారి మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ అభివృద్ధికి అధికారులు సహకరించాలని పి.జి.ఆర్.యస్ నిర్వహిస్తున్న మండల తహశీల్దార్ కార్యాలయంలో గల అధికారులను కలసి స్థానిక భక్తులు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు కనపర్తి రాజేష్, దంతిరెడ్డి ప్రసాద్ రెడ్డి,కనపర్తి సత్యనారాయణ ప్రసాద్,గద్దె తులసీ ప్రసాద్, దంతిరెడ్డి కిరణ్మై,మాలెంపాటి సురేష్, నూతలపాటి నాగమణి, గుదిబండ కల్పన,హిందూ పరిరక్షణ నాయకులు వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** ఏపీలో అభివృద్ధి, సంక్షేమంతో డబుల్ ఇంజిన్ సర్కార్ ముందుకు దూసుకుపోతున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలంలోని శ్రీరాంపురంలో రూ.32 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణానికి, రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సొసైటీ భవన నిర్మాణానికి కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాంతో కలసి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు. 26 మంది రైతులకు రూ.2.16 కోట్ల రుణాలను పంపిణీ చేశారు ఈసంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సొసైటీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాంకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. శ్రీరాంపురం గ్రామంలో మంచి విలువలతో కూడిన ప్రజలతో పాటు పట్టుదల కలిగిన నాయకత్వం ఉందన్నారు. ప్రజలకు మంచి చేయాలనే తపనతో పాటు కష్టపడి సాధించే కార్యదక్షత కూడా కలిగిన ఈ నాయకత్వం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

**సమస్యల పరిష్కారానికి హామీ.**

రెడ్డిగూడెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. కృష్ణాజలాలు మిగిలిన గ్రామాలకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇస్తామని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ యూనిట్లకు ఇచ్చే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు.**

శంకుస్థాపన కార్యక్రమం పూర్తిగా పండుగ వాతావరణంలో సందడిగా జరిగింది. తొలుత రామాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. మహిళలు కోలాట నృత్యంతో ఆకట్టుకున్నారు. అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**స్థలదాతలకు ప్రత్యేక అభినందనలు.**

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పంచాయతీ భవన స్థలదాతలు నాదెళ్ల చెన్నకేశవరావు, సర్పంచి అట్లూరి శ్రీనివాసరావులను, పీ.ఏ.సి.ఎస్ స్థలదాతలు వెంకట కృష్ణారావు, చంద్రశేఖర్ లను ప్రత్యేకంగా అభినందించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగుదేశం సీనియర్ నాయకులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానలపాటి వేణుగోపాల రెడ్డి,ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.





# వాహ్.. స్పేస్ ఆన్ వీల్స్!

## అంతరిక్ష విజ్ఞాన వాహనాన్ని సందర్శించిన వందలాది విద్యార్థులు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** అంతరిక్ష రంగంలో భారతదేశ మైలురాళ్లు.. విజయవంతమైన ఉపగ్రహ ప్రయోగాలు.. ఉపగ్రహ వాహక నౌకలు.. ఇలా సమస్త సమాచారాన్ని కళ్లకు కట్టినట్లు అందించే స్పేస్ ఆన్ వీల్స్‌కు విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చొరవతో కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 23, 24వ తేదీల్లో అందుబాటులో ఉంచిన ఇస్రో స్పేస్ ఆన్ వీల్స్ మొబైల్ ఎగ్జిబిషన్‌ను వివిధ పాఠశాలలకు చెందిన వందలాది విద్యార్థులు సందర్శించారు. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికతపై విదార్థులు, యువతలో ఉత్సుకతను పెంపొందించేందుకు ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై సానుకూల దృక్పథాన్ని కల్పించేందుకు ఈ ప్రదర్శన ఎంతగానో దోహదపడింది. సోమవారం కూడా కలెక్టర్ లక్ష్మీశ స్పేస్ ఆన్ వీల్స్‌ను సందర్శించి.. విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పేస్ ఆన్ వీల్స్ ప్రదర్శన కార్యక్రమం విజయవంతమైందని.. 1960ల నుంచి ఇప్పటివరకు ఇస్రో చేసిన ప్రయోగాలు, ఉపగ్రహ వాహన నౌకలు, చంద్రయాన్, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ (ఐఆర్‌ఎన్‌ఎస్‌ఎస్) తదితర విషయాలపై పరిజ్ఞానాన్ని పెంచేలా ప్రదర్శనలు ఉన్నాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో షార్ టెక్నికల్ అధికారి కిరణ్ పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత శ్రీరాం సుబ్బారావుకి సన్మానం



**జగ్గయ్యపేట, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు గత 75 సంవత్సరాలుగా బంగారపు ఆభరణాల వ్యాపారంలో విశేష సేవలు అందిస్తూ కొనసాగుతున్నందుకు ఏపీ జెమ్ అండ్ జ్యువెలరీ ఫెయిర్, ఏపీ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ సంయుక్తంగా "ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా, జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కలిసి ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. అనంతరం, అవార్డు గ్రహీత శ్రీరాం సుబ్బారావు ని ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు,జగ్గయ్యపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, వేధులపురి సైదా, దువ్వల రామకృష్ణ, షేక్ షరీఫ్, పెంటేల నరేష్, ఏలూరి క్రాంతి వీర్, కట్టా నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999